క్లుప్తంగా

నేడు డయల్ యువర్ డీఎం

తాండూరు టౌన్: ఆర్టీసీ సేవల్లో ఏమైనా లోపాలు, సమస్యలు ఉంటే బుధవారం నిర్వహించే డయల్ యువర్ డీఎం కార్యక్రమంలో చెప్పాలని తాండూర్ డిపో మేనేజర్ సమత మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బస్సుల రాకపోకలు, సౌకర్యాలు తదితర సమస్యలను ఫోన్ 9959226251 నంబర్‌ను సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల మధ్య సంప్రదించాలని సూచించారు.

డయల్ యువర్ ఆర్ఎం నేడు

అనంతగిరి: టీఎస్ఆర్టీసీ రంగారెడ్డి రీజియన్ పరిధిలోని డిపోలకు సంబంధించి ఏమైనా సలహాలు, సూచనలు, ఫిర్యాదులు ఉంటే 'డయల్ యువర్ ఆర్ఎం'లో తమ దృష్టికి తీసుకురావాలని ఆర్ఎం శ్రీధర్ కోరారు. బుధవారం సాయంత్రం 4 గంటల నంచి 5 గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుందని, ప్రయాణికులు 9959226241 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

నేటి నుంచి విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవం

ధారూరు: మండల కేంద్రంలో పాత దేవాలయాన్ని కూల్చివేసి, కొత్తగా నిర్మించిన హనుమాన్ దేవాలయంలో విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవం ఈనెల 31వ తేదీ నుంచి జూన్ 2వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గణపతి విగ్రహంతో పాటు సీతారాములు, ఆంజనేయ స్వామి విగ్రహాలను, ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠాపన చేయనున్నట్లు వెల్లడించారు. అదే విధంగా బొడ్రాయి పూజలు నిర్వహిస్తామని, భక్తులు ఉత్సవాల్లో పాల్గొనాలని కోరారు.

ఘనంగా రేణుక ఎల్లమ్మకు బోనాలు



మొక్కులు చెల్లించుకుంటున్న గ్రామస్తులు

దౌల్తాబాద్: యాంకి గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. పండుగలో భాగంగా మహిళలు బోనాలతో డప్పువాయిద్యాలు, పోతు రాజుల విన్యాసాల మధ్య ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనం సమర్పించారు.

ఎమ్మెల్యే ఆనంద్ పరామర్శ

బంట్వారం: బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మర్పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దుర్గం చెర్వు మల్లేశం సోదరుడు వీరేశం (55) గుండెపోటుతో మృతి చెందాడు. ఈ మేరకు ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ మంగళవారం విరేశం మృతదేహానికి నివాళి అర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

కొనుగోలు కేంద్రం వద్ద రైతుల ఆందోళన



రైతులతో మాట్లాడుతున్న ఎస్ఐ రవిగౌడ్

కొడంగల్ రూరల్: పట్టణంలోని మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద మంగళవారం రైతులు ఆందోళన చేశారు. ధాన్యం దించుకోవడంలో కేంద్రం నిర్వాహకులు తీవ్ర జాప్యం చేస్తున్నారని రైతులు మండిపడ్డారు. ట్రాక్టర్లలో దిగుబడిని కేంద్రానికి తీసుకు వస్తే స్థలం లేదనే సాకుతో అన్‌లోడ్ చేయడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ రవిగౌడ్ కేంద్రం వద్దకు చేరుకొని రైతులు, కేంద్ర నిర్వాహకులతో మాట్లాడి వాహనాలను మార్కెట్లోకి పంపించారు.

గురుకులానికి నలుగురు విద్యార్థుల ఎంపిక

బొంరాస్‌పేట: మండల కేంద్రంలోని రెయిన్‌బో పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు గురుకుల పాఠశాలకు ఎంపికయ్యారు. శ్రీధర్, కార్తిక్‌గౌడ్, గౌతమ్, ఆదిత్య ఐదో తరగతి గురుకుల ప్రవేశ పరీక్షలో అర్హత సాధించి ఎంపికయినట్లు పాఠశాల కరస్పాండెంట్ రాఘవేందర్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

దోమ: గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో సీఐటీయూ ఆవిర్భావ దినోత్సం సందర్భంగా జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలో కార్మికులు చాలీచాలని వేతనాలతో ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. జీపీ కార్మికుల శ్రమ ఎనలేనిదని, ప్రభుత్వం వారిని గుర్తించి రెగ్యులరైజ్ చేయాలని కోరారు.

దుకాణ సముదాయం తెరిచేదెప్పుడో?

- ప్రారంభించి ఏడాదవుతున్నా.. తాళాలు ఇవ్వని కాంట్రాక్టర్
- నిరుపయోగంగా మారిన కాంప్లెక్స్



పెద్దేముల్‌లో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్

పెద్దేముల్: లక్షలు వెచ్చించి నిర్మించిన దుకాణ సముదాయం అధికారుల నిర్లక్ష్యానికి నిరుపయోగంగా మారింది. మడిగె కోసం ఎంతో వ్యాపారులు రెండేళ్లుగా ఎదురు చూస్తున్నా షెట్టర్స్ తీయకపోవడంతో నిరాశకు గురవుతున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలో జెడ్పీ నిధులతో నిర్మించిన దుకాణ సముదాయాన్ని 2021 డిసెంబర్‌లో జెడ్పీ చైర్‌పర్సన్ సునితారెడ్డి ప్రారంభించారు. కానీ.. నిర్మాణదారుడికి బిల్లులు రాకపోవడంతో సదరు వ్యక్తి షట్టర్స్ తాళాలు ఇవ్వడం లేదు. బిల్లుల విషయమై అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో మడిగలు వృథాగా మారుతున్నాయి. దీంతో దుకాణ సముదాయంలో మడిగె తీసుకొని వ్యాపారం చేసుకొని ఉపాధి పొందుదామనుకున్న యువతకు నిరాశే మిగులుతోంది. అసలు దుకాణం తలుపులు తెరుస్తారా? లేదా అనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వలనే ఇలా జరిగిందంటూ ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా.. పనులు పూర్తి చేసి ఏళ్ల గడుస్తున్నా.. బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్లు అధికారులకు తాళాలు ఇవ్వడం లేదు. తాళాలు అడగితే బిల్లులు ఇవ్వనిదే ఎలా ఇవ్వాలంటూ ప్రశ్నిస్తుండడంతో.. దుకాణ సముదాయం ప్రారంభం ప్రశ్నార్థకంగా మారింది.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం



షాపింగ్ కాంప్లెక్స్ బిల్లుల విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. వారి ఆదేశాల మేరకు త్వరలో బిల్లులు ఇచ్చేలా కృషి చేస్తాం. ఈ విషయాన్ని స్థానికులు పలుమార్లు తమ దృష్టికి తెచ్చారు. మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచ్, ఎంపీటీసీలు తెలిపారు. త్వరలోనే దుకాణ సముదాయం వినియోగంలోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటాం.

– లక్ష్మప్ప, ఎంపీడీఓ పెద్దేముల్

ప్రతిపల్లెలో ప్రగతి వెలుగులు

ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి



ఎమ్మెల్యే కాళ్లు మొక్కుతున్న రైతులు

కుల్కచర్ల: అభివృద్ధిపనులతో ప్రతిపల్లెలో వెలుగులు నింపుతున్నామని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి అన్నారు. పల్లెబాటలో భాగంగా మంగళవారం అంతారం, ఎత్తుకాల్వతండా, బిందెంగడ్డ తండా, పుట్టపహడ్, గోరిగడ్డతండా, అనంతసాగర్, కుస్మసముద్రం, చెరువుముందలి తండా(కే) గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. ప్రజా సమస్యలు తెలుసుకుని మాట్లాడారు. సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికి అభివృద్ధిఫలాలు ఇవ్వాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ సత్యహరిశ్చంద్ర, జెడ్పీటీసీ రాందాస్ నాయక్, వైస్ ఎంపీపీ రాజశేఖర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శేరిరాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ హరికృష్ణ, రైతుబంధు మండల అధ్యక్షుడు రాజు, చౌడాపూర్ మండల ప్రధాన కార్యదర్శి నర్సింహులు, యువజన విభాగం అధ్యక్షుడు మేగ్యా, పంచాయతీరాజ్ చాంబర్ మందిపల్ వెంకట్, సర్పంచులు కృష్ణ, తుల్జ్యా, అంజిలమ్మ, నీళిబాయి, నాయకులు రాజప్ప, అంగూర్, బాలాజీ, ప్రవీణ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కాళ్లు మొక్కుతం సారూ..

'కాళ్లు మొక్కుతం సారూ.. మా భూములు కాపాడండి. ఏళ్ల తరబడి భూములు సాగుచేసుకుంటున్నం. కానీ అందుకు సంబంధించిన పట్టాలు లేక ఇబ్బంది పడుతున్నం. రెవెన్యూ రికార్డులు సరిగ్గా లేవని పట్టాలు ఇయ్యడం లేదు సారూ..' అని బిందెంగడ్డ తండా రైతులు ఎమ్మెలేకాళ్లు మొక్కడం గమనార్హం.

ప్రజా సమస్యలు పరిష్కరించండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనంద్

ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

అనంతగిరి: ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సంబంధిత అధికారులకు సూచించారు. మీతో నేను కార్యక్రమంలో భాగంగా మంగళవారం వికారాబాద్ పట్టణంలోని 31వ వార్డు రామయ్యగూడ ఎంఐజీలో పర్యటించారు. స్థానికుల సమస్యలు తెలుసుకొని మాట్లాడారు. కాలనీలో శిథిలావస్థలో ఉన్న ఇళ్లను కూల్చాలని, పట్టణ ప్రగతిలోని పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. మిషన్ భగీరథ నీరు రాని సమయంలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా సింటెక్స్ పెట్టి, వాటికి నల్లాలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ముత్యంరెడ్డి, వైస్ చైర్మన్ పాండు, కౌన్సిలర్లు గోపాల్, అనంత్‌రెడ్డి, కొండేటి కృష్ణ, నాయకులు లంకా లక్ష్మికాంత్‌రెడ్డి, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంటరాని తనాన్ని రూపుమాపాలి

మర్పల్లి: అంటరాని తనాన్ని రూపుమాపాలని సిరిపురం బాలుర ఎస్సీ వసతి గృహం వార్డెన్ తుల్జా రాంగౌడ్ అన్నారు. మంగళవారం సాయంత్రం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ వద్ద పౌరహక్కుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా వార్డెన్ మాట్లాడుతూ.. సమాజంలో ప్రతి ఒక్కరు కలిసి మెలిసి శాంతియుత వాతావరణంలో జీవించాలని కోరారు.

పౌర హక్కులపై అవగాహన అవసరం

దోమ: రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని డిప్యూటీ తహసీల్దార్ విజయేందర్ అన్నారు. మంగళవారం బ్రహ్మణపల్లిలో ఎస్ఐ విశ్వజన్‌తో కలిసి నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవంలో గ్రామస్తులకు ఎస్సీ,ఎస్టీ చట్టాలు, హక్కులు, వాటి అమలు గురించి వివరించారు. అనంతరం మాట్లాడారు. గ్రామంలో కుల వివక్ష లేకుండా అందరూ సోదర భావంతో కలిసుండాలని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ జగని వెంకటయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

తాండూరు రూరల్: మల్కాపూర్‌లో అక్కంపల్లి పెద్ద ఎల్లప్ప అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు రావుపల్లి చంద్రశేఖర్(ఆర్సీ)గౌడ్ ఆర్థిక సహాయం చేశారు.

మద్యం విక్రయాలు నివారించండి

ధారూరు: గ్రామంలో అక్రమ మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా పెరిగాయని, వాటిని నివారించాలని గట్టెపల్లి గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. గ్రామంలో 14 బెల్టు దుకాణాలు ఉన్నాయన్నారు. సర్పంచ్ జానకీబాయి, గ్రామ పెద్దలు కలిసి మద్యం విక్రయించవద్దని ఆదేశించగా వారిలో 6 మంది విరమించినా.. ఇంకా 8 మంది అమ్ముతున్నారని వాపోయారు. మద్యానికి ప్రజలు బానిసలుగా మారుతున్నారని, మత్తులో గొడవలు పడటం, ఆత్మహత్యలు చేసుకోవడం లాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా స్పందించి మద్యం విక్రయాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు విన్నవించారు.

పండుగకు ప్రత్యేక అధికారులు

యాలాల: రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా ప్రతి గ్రామంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకుగాను ప్రత్యేకాధికారులను నియమించినట్లు ఎంపీడీఓ పుష్పలీల ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధికారులు వీరే.. కృష్ణయ్య, ఆర్ఐ(అచ్యుతాపూర్), శ్రీనివాసులు సూపరింటెండెంట్(అడాల్‌పూర్), గోనమ్మ, ఐకేపీ సీసీ(అగ్గనూరు), కృష్ణయ్య, ఐకేపీ సీసీ(అక్కంపల్లి), బందెప్ప, ఐకేపీ సీసీ(అన్నసాగర్), నారాయణరెడ్డి, ఆర్ఐ(బాణాపూర్), నీలకంఠం, టీఏ(బండమీదిపల్లి), వెంకటయ్య, ఐకేపీ సీసీ(బషీర్‌మియాతండా), భీమమ, ఐకేపీ సీసీ (బెన్నూరు), శ్రావణ్‌కుమార్, ఈసీ(చెన్నారం), రాజేశ్వరి, ఐకేపీ సీసీ(దేవనూరు), మదన్‌మోహన్, ఏఈఓ(దౌలాపూర్), శిరీష, ఏఈఓ(గంగాసాగర్), యాదగిరి, ఎస్ఏ(గోరేపల్లి), జనార్దన్, ఏపీఓ(హాజీపూర్), ప్రమీళ, ఏపీఎం(జక్కేపల్లి), లక్ష్మణ్ నాయక్, డీటీ(జుంటుపల్లి), ఉదయ్‌కుమార్, టీఏ(కమాల్‌పూర్), ప్రభాకర్, ఏఈ(కిష్టాపూర్), సుధాకర్ రెడ్డి, ఎంఈఓ(కోకట్), వీరానందం, హెచ్‌డబ్ల్యూఓ(లక్ష్మీనారాయణపూర్), రా ధిక, జూనియర్ అసిస్టెంట్(ముద్దాయిపేట), భాగ్యలక్ష్మి, హెచ్‌డబ్ల్యూఓ(ముకుందాపూర్) కేటాయించినట్లు తెలిపారు.

ప్రజల విశ్వాసం కోల్పోయిన బీఆర్ఎస్



పథకాల గురించి వివరిస్తున్న సాహు శ్రీలత

బీజేపీ మహిళామోర్చా అధ్యక్షురాలు సాహు శ్రీలత

బషీరాబాద్: బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను తమ పథకాలుగా పేరు మారుస్తూ ప్రజలను మభ్యపెడుతుందని బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహు శ్రీలత ఆరోపించారు. గడప గడపకూ బీజేపీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆమె బషీరాబాద్, కంసాన్‌పల్లి, మైల్వార్, ఎక్మాయి, మంతన్‌గౌడ్ తండాలో పర్యటించారు. కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి మాట్లాడారు. గడప గడపకూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలను చైతన్య పరుస్తామని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ తొమ్మిదేళ్ల పాలనలో అనేక సంక్షేమ పథకాలను మహిళల కోసం ప్రవేశపెట్టారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో దేశంలో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు వీరమణి, జిల్లా ఉపాధ్యక్షురాలు హరిత, తాండూరు పట్టణ అధ్యక్షురాలు ఉమ, పట్టణ ప్రధాన కార్యదర్శి లావణ్య, తాండూరు మండల అధ్యక్షురాలు వెంకటమ్మ, దేవి, పార్వతమ్మ, పరిమళ, అనిత, జగ్గమ్మ, భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

'సమాధులను కూల్చివేశారు'

అనంతగిరి: 'వెంచర్ ఏర్పాటు చేస్తూ అక్రమంగా మా పొలంలోని మా తాతల 5 సమాధులను తొలగించారని' బాధితుడు అమర్ వాపోయారు. ఈ మేరకు మంగళవారం కేవీపీఎస్ నాయకులు మున్సిపల్ పరిధిలోని ఆలంపల్లి పరిధిలోని పొలాన్ని సందర్శించారు. అనంతరం కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మహిపాల్ మాట్లాడుతూ ఎలాంటి సమాచారం లేకుండా సమాధులు కూల్చడం సరికాదన్నారు. సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి, బాధితునికి న్యాయం చేయాలని, వెంచర్ పనులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గిరిజన సంఘం అధ్యక్షుడు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అనంత్‌రెడ్డికి కన్నీటి వీడ్కోలు

ప్రముఖుల సంతాపం



అనంత్‌రెడ్డి(ఫైల్)



అనంత్‌రెడ్డి పార్థివదేహానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి

బషీరాబాద్: బీఆర్ఎస్ నేత, సహకార సంఘం మాజీ అధ్యక్షుడు అనంత్‌రెడ్డి అంత్యక్రియలు మంగళవారం హైదరాబాద్‌లో జరిగాయి. వివిధ పార్టీల నాయకులు, బంధువులు, ఆలయ అభిమానులు ఆయనకు కన్నీటి వీడ్కోలు పలికారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి అనంత్ రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలపగా.. మంత్రి సబితారెడ్డి అల్విన్ కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శించారు. బషీరాబాద్ నుంచి బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపీపీ కావలి భాస్కర్, రైతు సమితి మండల మాజీ అధ్యక్షుడు శంకర్‌రెడ్డి, కొర్విచెడ్ గ్రామ ప్రజలు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

పట్టుదలతో శ్రమిస్తే విజయం మనదే



విద్యార్థులతో కళాశాల అధ్యాపకులు

తాండూరు టౌన్: విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలని పీపుల్స్ డిగ్రీ కళాశాల అధ్యక్షుడు రమేష్ మహరాజ్ అన్నారు. మంగళవారం స్థానిక మినీ భూకై లాస్‌లో కళాశాల డిగ్రీ తృతీయ సంవత్సర విద్యార్థుల వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన రమేష్ మాట్లాడారు. పట్టుదలతో శ్రమిస్తే విజయం మనదే అవుతుందని, లక్ష్య సాధన కోసం విద్యార్థులు శ్రమించాలన్నారు. భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి చేరుకుని తల్లిదండ్రులు, గురువులకు పేరుప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల కార్యవర్గ సభ్యులు ధారాసింగ్, జనార్దన్ రెడ్డి, నర్సింహులు, ప్రిన్సిపాల్ సత్యానంద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భక్తి నిండుగా.. ఊరంతా పండుగ

నేడు విగ్రహం, ధ్వజస్తంభం, బొడ్రాయి ప్రతిష్ఠాపన



జలాభిషేకం ఊరేగింపు

బొంరాస్‌పేట: నాందార్‌పూర్‌లో భక్తి పారవశ్యం నిండి ఊరంతా పండుగ వాతావరణం నెలకొంది. రెండోరోజు మంగళవారం ఆయుధాలపల్లి ఆంజనేయస్వామి విగ్రహ ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఊరంతా జలకుంభాలతో మూలవిరాట్టుకు జలాభిషేకం చేశారు. భారీగా సాగిన ఊరేగింపులో శివసత్తుల పూనకాలు, ఒగ్గుడోలు కళాకారుల డప్పువాయిద్యాలు, విన్యాసాలు కన్నులపండువగా సాగాయి. బుధ వారం విగ్రహం, ధ్వజస్తంభం, బొడ్రాయి ప్రతిష్ఠాపన, మధ్యాహ్నం బోనాలతో ఊరేగింపు, భజన కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలి



కార్మికులతో మాట్లాడుతున్న చైర్మన్ అశోక్‌కుమార్

పరిగి: పట్టణాన్ని మున్సిపల్ కార్మికులు ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్‌కుమార్ అన్నారు. మంగళవారం ఉదయం 5గంటలకు కార్మికుల అటెండెన్స్ తీసుకుని పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులకు అన్ని రకాల సౌకర్యాలను సమకూర్చుతున్నామని, కాలనీల్లో ఎక్కడ అపరిశుభ్రంగా ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలని, విధులను సక్రమంగా నిర్వహించి పారిశుద్ధ్య నిర్మూలన పట్టణంగా తీర్చిదిద్దాలని కోరారు. కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాసన్, కౌన్సిలర్లు వెంకటేశ్, సిబ్బంది సంపత్ పాల్గొన్నారు.

సంబురాలు అంబరాన్నంటాలి

- రాష్ట్రంలో మూడువారాలు అవతరణ వేడుకలే
- ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి
- అవగాహన కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు
- 3న మంత్రి సబితారెడ్డి పర్యటన
- ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



కొడంగల్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కొడంగల్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు అంబరాన్నంటేలా నిర్వహించాలని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని రాఘవేంద్ర ఫంక్షన్‌హాల్‌లో మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. వేడుకల నిర్వహణపై అవగాహన కల్పించారు. ప్రతి గ్రామంలో ఉత్సవాలు వైభవంగా జరగాలని చెప్పారు. జూన్ 3న మంత్రి సబితారెడ్డి కొడంగల్‌లో పర్యటించి, నూతనంగా నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని ప్రారంభిస్తారని, అంబేడ్కర్ భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తారని చెప్పారు. అదే రోజు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం ఉంటుందని తెలిపారు. సంబురాల్లో ప్రజలను భాగస్వాములను చేయాలని, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతిలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలన్నారు. ప్రతి గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులను సన్మానించాలని, ఉత్సవాల్లో కొడంగల్ నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో నిలపాలని సూచించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి, ఎంపీపీలు ముద్దప్ప దేశ్‌ముఖ్, విజయకుమార్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఉషారాణి, జెడ్పీటీసీ మహిపాల్, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, కౌన్సిలర్లు మధుసూదన్‌రావ్, యాదవ్, బీఎమ్ రమేష్, వెంకట్‌రెడ్డి, సరోజ, రైతు సమన్వయ సంఘం అధ్యక్షుడు బస్వరాజు, సర్పంచులు, రెవెన్యూ, వ్యవసాయశాఖ, విద్యుత్, విద్యాశాఖ, పంచాయతీరాజ్, ఇరిగేషన్, మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

బంట్వారం: రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎంపీడీఓ బాలయ్య మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మూడు వారాల పాటు గ్రామాల్లో పండుగ వాతావరణం ఉంటుందని, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సమన్వయంతో..

ధారూరు: దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని ఎంపీపీ జైదుపల్లి విజయలక్ష్మి, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఇతర అధికారులకు సూచించారు. వేడుకల్లో భాగంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు.

అందరూ భాగస్వాములు కావాలి

మోమిన్‌పేట: తెలంగాణ ఏర్పడి 10సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా జరుపుకొంటున్న సంబురాల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు విజయ్‌కుమార్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్సవంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ.. రోజూరో కార్యక్రమాన్ని చేపట్టాలని చెప్పారు.



మోమిన్‌పేటలో జెడ్పీ వైస్‌చైర్మన్ విజయ్‌కుమార్

తెలంగాణ కీర్తి దేశ నలుదిశలా..

కుల్కచర్ల: దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎంపీపీ సత్యహరిశ్చంద్ర, జెడ్పీటీసీ రాందాస్ నాయక్, చౌడాపూర్ మండల ప్రత్యేకాధికారి ఉపేందర్ రెడ్డిలు అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో వేడుకల నిర్వహణపై సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించి మాట్లాడారు. తెలంగాణ కీర్తిని దేశ నలుదిశలా వ్యాపింపజేసేలా ఉత్సవాలు నిర్వహించాలని సూచించారు.